# 22

# తన శక్తిని కోల్పోయిన రాజు

## ఇశ్రాయేలు రాజైన యెహోయాషు

## (2 రాజులు 13:9-19)

ఒక వ్యక్తి తన శక్తిని కోల్పోయినప్పుడు, సమస్తము పోగొట్టు కొంటాడు, లేక అందరిని పోగొట్టుకొంటాడు. తన శక్తికొలది జీవించుటలో తప్పిపోయిన వ్యక్తి విజయమొందు అవకాశాలను కోల్పోతాడు; సమాజం అతని సామర్థ్యాల పూర్తి ప్రయోజనాలను లేకుండజేస్తుంది; మరియు అతడు క్రైస్తవుడైతే, సంఘములో ఒక సభ్యుడు తన సామార్థ్యాలను పూర్తిగా ఉపయోగించలేక పోతున్నందుకు, సంఘము బాధపడుతుంది. అల్ప విషయాలకు, పాప కార్యాలకు మత సామర్థ్యాలను ధారాళంగా ఖర్చు పెట్టే శక్తిగా విద్యార్థులను చూచి హృదయం బ్రద్దలవటం నాకు తెలుసు, అందువల్ల వారు దేవునికి ఫలవంతమైన సేవకులుగా ఉండే అవకాశాలను కోల్పోయారు.

యెహోయాషు ("యోవాషు" అని కూడ పిలువబడతాడు), ఇశ్రాయేలీయుల పండ్రెండవ రాజు కూడ తన శక్తిని కోల్పోయినవాడు. ఇతని కథలో ప్రతి యుగములోని ప్రజల కొరకు ప్రయోజనకరమైన పాఠాలను మనం కనుగొనవచ్చును.

### చెడుతనము జరిగించిన రాజు

యెహోయాషు పరిపాలన క్రింది వాక్యభాగాలలో సంక్షేపింపబడినది:

> యెహోయాహాజు తన పితరులతో కూడ నిద్రించి షోమ్రోనులో పాతిపెట్టబడెను; అతని కుమారుడైన యెహోయాషు అతనికి మారుగా రాజాయెను.
>
> యూదా రాజైన యెవాషు ఏలుబడిలో ముప్పది ఏడవ సంవత్సరమందు యెహోయాహాజు కుమారుడైన యెహోయాషు షోమ్రోనులో ఇశ్రాయేలును ఏలనారంభించి పదునారు సంవత్సరములు ఏలెను. ఇతడును ఇశ్రాయేలు వారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక వాటిని ననుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను. యెహోయాషు చేసిన ఇతర కార్యములను గూర్చియు, యూదా రాజైన అహజ్యాతో యుద్ధము చేయునప్పుడు అతడు కనబరచిన పరాక్రమమును గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది. యెహోయాషు తన పితరులతో కూడ నిద్రించిన తరువాత యరొబాము అతని సింహాసనము మీద ఆసీనుడాయెను. యెహోయాషు షోమ్రోనులో ఇశ్రాయేలు రాజుల సమాధియందు పాతిపెట్టబడెను (2 రాజులు 13:9-13).

ఇవ్వబడిన ఈ సమాచారముతో, ఇశ్రాయేలు రాజైన యెహోయాషు పరిపాలనను మనమెలా వివరించగలము? 2 రాజులు గ్రంథకర్తకు సంబంధించినంతవరకు, యెహోయాషును గూర్చిన అతి ప్రాముఖ్యమైన సంగతేమంటె ఉత్తర రాజ్యములోని అందరి రాజులలాగే – "అతడు

యెహోవా దృష్టికి చెడుతనము జరిగించాడు" మరియు "నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించాడు." మరోవిధంగా, రాజ్య నీతిని అనుసరించాడు. అతడేమయినా సాధించి ఉంటె, యెహోయాషు ఆత్మీయముగా మతపరంగా తప్పిపోయాడు అనేది తప్ప, ప్రభావితుడైన చరిత్రకారునికి మరేది గుర్తింపతగినదిగా లేదు.

## సైనిక విజయాలు సాధించిన రాజు

యెహోయాషు ఆత్మీయ భంగపాటుకు బదులు, దేవుడతనికి యుద్ధంలో విజయాలను అనుగ్రహించాడు. రాజకీయంగా, సైనికపరంగా అతడు బలవంతుడైన రాజని బైబిలు సమాచారం తెలియజేస్తుంది.

*సిరియా మీద విజయాలు (అరాము).* ఉదహరణకు మనమీలా చదువుతాము:

> సిరియా రాజైన హజాయేలు మరణము కాగా అతని కుమారుడైన బెన్హదదు అతనికి మారుగా రాజాయెను. అంతట యెహోయాహాజు కుమారుడైన యెహోయాషు చేతిలో నుండి యుద్ధమందు పట్టుకొనిన పట్టణములను మరల తీసికొనెను. యెహోయాషు అతని ముమ్మారు జయించి ఇశ్రాయేలు పట్టణములను మరల వశపరచుకొనెను (2 రాజులు 13:24, 25).

సిరియనులు అనేక సంవత్సరాలు ఇశ్రాయేలీయులను అణచివేశారు. యెహోయాషు, సిరియా రాజు క్రూర ప్రభుత్వము నుండి ఇశ్రాయేలీయుల కాడిని తొలిగించి రాజ్యాన్ని స్వతంత్ర రాజ్యంగా చేశాడు. సిరియాను యెహోయాషు ఓడించినందున, యెహోయాషు ముందు రాజైన అతని తండ్రి యెహోయాహాజు ప్రార్థనకు బదులుగా దేవుడు పంపిన "రక్షకుడు" లేక "విమోచకుడు" ఇతడే అని కొన్ని సార్లు ఆలోచించటం జరుగుతుంది (2 రాజులు 13:3–5 చూడు).[1] సిరియా దాసత్వం నుండి ఇశ్రాయేలును విడిపించటం చిన్న పనేమి కాదు; యెహోయాషు బలమైన రాజై సిరియాలో ఇశ్రాయేలీయులకు తిరిగి అధికారాన్ని స్వాస్థ్యాన్ని సంపాదించుటను సూచిస్తుంది.

*యూదా మీద విజయం.* ఇది గాక, దక్షిణ రాజ్యపు శక్తి కలిగిన యూదా రాజైన అమజ్యా మీద ఇశ్రాయేలు గొప్ప విజయాన్ని సాధించింది. ఈ ఇద్దరు రాజుల మధ్య పోటికి సంబంధించిన ఆసక్తికరమైన కథనం 2 రాజులు 14:8–14లో చెప్పబడినది:

> అంతట అమజ్యా ఇశ్రాయేలు రాజైన యెహూకు పుట్టిన యెహోయాహాజు కుమారుడైన యెహోయాషు నొద్దకు దూతలను పంపి మనము ఒకరినొకరము దర్శించునట్లు నన్ను కలియరమ్మని వర్తమానము చేయగా ఇశ్రాయేలు రాజైన యెహోయాషు యూదా రాజైన అమజ్యాకు ఈలాగు వర్తమానము పంపెను – లెబానోనులో నున్న ముండ్ల చెట్టొకటి – నీ కుమారైను నా కుమారునికిమ్మని – లెబానోనులో ఉన్న దేవదారు వృక్షమునకు వర్తమానము పంపగా, లెబానోనులో నున్న దుష్టమృగము వచ్చి ఆ ముండ్ల చెట్టును త్రొక్కి వేసెను. నీవు ఎదోమీయులను హతము చేసినందున నీ హృదయమందు నీవు అతిశయపడుచున్నావు సరే; యిప్పుడు నీ నగరునందు నీవుండి నికున్న ఘనతను బట్టి నీవు అతిశయ పడుము. నీవు మాత్రము గాక నీతో కూడ యూదావారును కూలునట్లుగా నీవెందుకు అపాయములో దిగుదువని చెప్పినను,
>
> అమజ్యా విననొల్లనందున ఇశ్రాయేలు రాజైన యెహోయాషు బయలుదేరి, యూదా సంబంధమైన బేత్షెమెషు పట్టణము దగ్గర తానును యూదా రాజైన అమజ్యాయు కలుసుకొనగా

> యూదావారు ఇశ్రాయేలు వారి యెదుట నిలువలేక అపజయమొంది అందరును తమ తమ గుడారములకు పారిపోయిరి. మరియు ఇశ్రాయేలు రాజైన యెహోయాషు అమజ్యాకు పుట్టిన యోవాషు కుమారుడైన అమజ్యా అను యూదారాజును బేత్షెమెషు దగ్గర పట్టుకొని యెరూషలేమునకు వచ్చి, ఎఫ్రాయిము గుమ్మము మెదలుకొని మూల గుమ్మము వరకు యెరూషలేము ప్రాకారమును నాలుగు వందల మూరల పొడుగున పడగొట్టెను. మరియు యెహోవా మందిరమందును రాజనగరునందును కనబడిన బంగారము వెండి మొదలైన సమస్త వస్తువులను పట్టణస్థులలో కుదువ పెట్టబడిన వారిని తీసుకొని షోమ్రోనునకు వచ్చెను.

యెహోయాషు, అతని సైనిక బలమును గూర్చి ఈ వాక్య భాగం సాక్ష్యమిస్తుంది. ఇశ్రాయేలుతో యుద్ధము చేయవద్దని అతిశయపడుచున్న రాజైన అమజ్యాకు యెహోయాషు హెచ్చరిక చేసినట్లు ఆ వాక్యం మనకు చెబుతుంది. ఎదోములాగే బలహీనమైన యూదా ఓడింపబడినది, అయితే ఇశ్రాయేలు సిరియా బలగాల మీద విజయాలు సాధించింది యెహోయాషు అమాజ్యా, "నాతో సవాలు వద్దు! నీ శక్తి నా శక్తితో చాలదు" అని చెప్పాడు. యూదా సైన్యము ముళ్ళపొద వంటిది, అది దేవదారు వృక్షముతో పోల్చుకొంటుంది! ఇది ఎలా ఉందంటే, యువ ఆటగాళ్ళు తమ తోటిజట్ల మధ్య గెలచి, వృత్తి రిత్యా ఆటగాళ్ళయిన వారితో తల పడవచ్చు అని ఆలోచించినట్లున్నది.

ఆమజ్యా విననొల్లనందన, రెండు సైన్యాలు యుద్ధమందు తలపడ్డాయి. ఫలితం ముందుగా ఊహించినదే; ఇశ్రాయేలుకు ప్రతిధ్వనించు విజయం, యూదాకు ఘోర పరాజయం. తనతోపెట్టుకోవద్దని యెహోయాషు యూదాకు హచ్చరిక చేసినప్పుడు తనను గూర్చి అతడు అతిశయ పడలేదు; అతడు కేవలం వాస్తవాలపై తన హెచ్చరికను ఆధారంచేసుకొన్నాడు. ఇశ్రాయేలు సైన్యము యూదా సైన్యము కన్న బలమైనది, అది యుద్ధరంగములో నిరూపించబడినది. యెహోయాషు అప్పుడు సిరియాను మాత్రమే గాక యూదాను కూడ ఓడించాడు. అతడు బలవంతుడైన రాజు!

### దేవుని ప్రవక్తను నిరుత్సాహపరచిన రాజు

యెహోయాషు బలవంతుడైన రాజైనప్పటికి, శక్తివంచన లేకుండ దేవుని ప్రవక్తకు విధేయత చూపుటకు నిర్లక్ష్యం చేసినందున తన శక్తిని కోల్పోయాడు;

> అంతట ఎలీషా మరణకరమైన రోగము చేత పీడితుడై యుండగా ఇశ్రాయేలు రాజైన యెహోయాషు అతని యొద్దకు వచ్చి అతని చూచి కన్నీరు విడచుచు "నా తండ్రి నా తండ్రి, ఇశ్రాయేలు వారికి రథమును రౌతులను నీవే"[2] అని యేడ్చెను. అందుకు ఎలీషా "నీవు వింటిని బాణములను తీసుకొమ్మని" అతనితో చెప్పగా అతడు వింటిని బాణములు తీసుకొనెను – నీ చెయ్యి వింటి మీద ఉంచుమని అతడు ఇశ్రాయేలు రాజుతో చెప్పగా అతడు తన చెయ్యి వింటి మీద ఉంచినప్పుడు ఎలీషా తన చేతులను రాజు చేతుల మీద వేసి "తూర్పు వైపుననున్న కిటికిని విప్పుమని" చెప్పగా అతడు విప్పెను. అప్పుడు ఎలీషా "బాణము వేయుమని" చెప్పగా అతడు బాణము వేసెను. అతడు – ఇది యెహోవా రక్షణ బాణము, సిరియనుల చేతిలోనుండి మిమ్మును రక్షించు బాణము; సిరియనులు నాశనమగునట్లు నీవు అఫెలో వారిని హతము చేయుదువని చెప్పి, బాణములను పట్టుకొమ్మనగా అతడు పట్టుకొనెను. అంతట అతడు ఇశ్రాయేలు రాజుతో – నేలను కొట్టుమనినప్పుడు అతడు

ముమ్మారు కొట్టి మానెను. అందు నిమిత్తము దైవజనుడు అతనిమీద కోపగించి – "నీవు అయిదు మారులైన ఆరుమారులైన కోట్టిన యెడల సిరియనులు నాశనమగువరకు నీవు వారిని హతము చేసియుందువు; అయితే ఇప్పుడు ముమ్మారు మాత్రమే సిరయనులు ఓడించెదవని చెప్పెను" (2 రాజులు 13:14–19).

యెహోయాషు చేయగలిగన దంతా చేయక పోయినప్పటికి, ఈ సంఘటన ఎలీషా పట్ల రాజు యొక్క గౌరవాన్ని సూచిస్తుంది. ఇశ్రాయేలు రాజులందరు విగ్రహారాధనలో ఐక్యమై యుండగా, దేవుని ప్రజలు దేవుని మాత్రమే ఆరాధించాలి అని పట్టుబట్టే, దేవుని ప్రవక్తల పట్ల వారికి గౌరవం ఉండదని మనం ఆలోచించవచ్చును. దీనికి బదులుగా, యెహోయాషు ఎలీషా దర్శించ వెళ్లాడు. ఇది గుర్తింపదగినది! మరణశయ్యపై ఉన్న ప్రవక్తను రాజు దర్శించుట మనేది ఆ ప్రవక్త యొక్క ప్రాముఖ్యత ఎంతటిదో గుర్తించునట్లు సూచిస్తుంది! (దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తి జబ్బు పడి చివరి దశలో ఉన్న బోధకుని దర్శించుటకు వెళ్లిన దానితో దీనిని పొల్చవచ్చును.) ఇంకా, యెహోయాషు ఎలీషాపట్ల అభిమానం కలిగి ఉన్నాడు; ప్రవక్త మరణించబోతున్నందుకు అతడు దుఃఖించాడు. అంతే గాక, గౌరవాన్ని సూచించు ఏదేమైన "నా తండ్రి" అని పిలిచాడు. ఎలీషా దేశానికి ఎంత ప్రాముఖ్యమో కూడ అతడు మాట్లాడాడు. ఎలీషా – ఇశ్రాయేలీయులకు రౌతులు రథములు అని చెప్పుట ద్వారా, దేశానికి నిజమైన బలం ఎలీషాయేనని – యెహోయాషు చెబుతున్నాడు. యెహోయాషు ఎలీషాను అభినందిచటాన్ని బట్టి మనం అతనిని మరెక్కువగా అభినందించవచ్చును.

యెహోయాషు అభిమానానికి బదులుగా, ఎలీషా సిరియనులపై ఇశ్రాయేలీయుల విజయాన్ని ప్రవచిస్తూ దృష్య సాధనాన్ని ఉపయోగించాడు. అతడు యెహోయాషును కిటికిలోనుండి తూర్పు బాణం వేయమన్నాడు (ఇది సిరియా వైపుగాని లేక సిరియా ఆక్రమించిన ఇశ్రాయేలు భూభాగం కావచ్చును).[3] తరువాత అతడు, "ఇది సిరియనుల చేతిలోనుండి మిమ్మును రక్షించు రక్షణ బాణము" అని చెప్పాడు. ప్రవక్తపట్ల యెహోయాషునకు ఉన్న అభిమానమునకు బహుమానముగా, దేవుడు ఎలీషా ద్వారా అఫెకుపై విజయాన్ని వాగ్దానం చేశాడు.

ఇప్పుడు మనం యెహోయాషు తప్పిపోయిన సందర్భానికి వస్తున్నాము. ప్రవక్త అతనిని నేల మీద కొట్టమని చెప్పాడు. బాణాలు నేలకు వేయాలని యెహోయాషుకు ఆజ్ఞాపిస్తునట్లు స్పష్టంగా ఉంది.[4] రాజు నేలను మూడు సార్లు కొట్టుట ద్వారా లేక మూడు బాణాలు నేలలోనికి వేయుట ద్వారా స్పంధించాడు. ఎలీషా ఐదారు సారులైనా కొట్టవలసిందని చెప్పి అతని పై కోపపడ్డాడు. యెహోయాషు సిరియనులపై మూడుసార్లే గెలుస్తాడని ప్రవక్త చెప్పాడు;[5] కాని అతడు నేలను ఎక్కువ సార్లు కొట్టినట్లయితే, ఇశ్రాయేలు శత్రువులైన సిరియనులను పూర్తిగా నాశనం చేసి ఉండేవాడని చెప్పాడు.

"విజయ బాణం" వేయటం ఒక విజయానికి గుర్తని – అలాగే బాణంతో ఎక్కువ సార్లు నేలను కొట్టడం ఎక్కువ విజయాలకు గుర్తని – మొదటి మాదిరి చర్య నుండి – యెహోయాషు ఊహించి ఉండాల్సిందని వ్యాఖ్యానకర్తలు అనుకొన్నారు. సవాలుకు స్పంధించుటలో గట్టి ప్రయత్నం చేయక యెహోయాషు తప్పిపోయినప్పుడు, దేవుని ప్రజల శత్రువులను పూర్తిగా నాశనం చేయటం అతనికి ఇష్టంలేనట్లు అది సూచిస్తుంది. ఒక వేళ ఎలీషా చెప్పిన దానిని అతడు పూర్తిగా నమ్మి ఉండడు. అతడు ఆ చర్యను మూడు సార్లే చేయుట ఎలీషాకు కోపం

తెప్పించటం వాస్తవం; తత్ఫలితంగా, యెహోయాషు మూడు సార్ల గెలుస్తాడు కాని సిరియనుల భయమును పోగొట్టుకొనుటలో అతడు తప్పిపోతాడని ప్రవక్త చెప్పాడు.[6]

యెహోయాషు ఎలా తప్పిపోయాడు? తనకు సాధ్యమైన ప్రతి విషయమును నెరవేర్చుటలో తప్పిపోయాడని ఎలీషా సూచిస్తున్నాడు. ఎన్ని సార్లు కొట్టగలడో అన్ని సార్లు బాణాలతో నేలను కొట్టుటలో అతడు తప్పిపోవుటవలన, అతడు పూర్తిగా సిరియనులను జయించలేదు. అతడు ఇశ్రాయేలీయులకు సహాయపడుటకు కొంత చేశాడు, కాని అతడు చేయగలిగినదంతా చేయుటలో తప్పిపోయాడు.

## మన కొరకు పాఠాలు

మనకు సాధ్యమైన దానిని నెరవేర్చుట యొక్క ప్రాముఖ్యతను యెహోయాషు వివరిస్తున్నాడు. మత్తయి 25:14-30లో తలాంతుల ఉపమానం ప్రకారం, దేవుడు మనకు అవకాశాలను, సామర్థ్యాలను ఇచ్చి, వాటిని మనమెలా ఉపయోగించామో లెక్కడుగుటకు ఆయన మనలను పిలుస్తాడు (రోమీయులుకు 12;3-8; ఎఫెస్సీయులకు 4;7-16; 1 పేతురు 4:10, 11 చూడు). దేవుడు మనకిచ్చిన వాటిపై గృహనిర్వాకులముగా తరచూ ఎలా తప్పిపోతామో యెహోయాషు అనుభవము తెలియజేస్తుంది. మన సమస్యేమంటే మనకున్న వాటితో మనమసలేమి చేయమని కాదు; అది మనం చేయగలిగిన దాని కంటె తక్కువ చేస్తాము. ఈ సూత్రాన్ని మనం కనీసం మూడు పద్ధతులలో అన్వయించకోవచ్చును.

*కొన్ని సార్లు క్రైస్తవులు లోకములో తమ సాధ్యతలను ఉపయోగించరు.* అది లౌకిక రంగపు బయలు. అవిశ్వాసులైన క్రైస్తవులు వారి సామర్థ్యాలను నిరర్థకం చేస్తూ ప్రభువు పనికి హాని కలిగించటం సుస్పష్టం. అయినప్పటికి, విశ్వాసముగల క్రైస్తవ జీవితాలు జీవిస్తున్న వారిని గూర్చి కూడ అలాగే చెప్పబడినది. అయతే, వీరు కూడ లోకములో తమ శక్తికొలది చేయుటలో తప్పిపోతున్నారు.

ఎదుటి వ్యక్తి ఎలా తన జీవితాన్ని గడుపుతున్నాడో ఎవరూ తీర్పు చెప్పలేరు; ప్రతి ఒక్కరి కొరకు దేవుని మనసులో ఏముందో ఎవరికి తెలియదు. క్రైస్తవులైన స్త్రీ పురుషులు వ్యాపారములో సఫలత చెంది సారం లేని జీవితముతో తృప్తినొందినప్పుడు, లేక సంఘములోనో, రాష్ట్రములోనో, ఒక ప్రదేశంలోనో, దేశంలోనో నాయకులై, నడిపింపబడుటకు ప్రయోజనమైన అవకాశాలను పొందుటలో తప్పిపోయినట్లయితే, వారి సామర్థ్యమైపోయినట్లు కనిపిస్తుంది. కనీసం, దైవికంగా, *ఒక ప్రముఖ వ్యక్తి విశ్వాసముగల క్రైస్తవుడయితే*, అతడు తెలియబడనప్పటి కంటే, ఇప్పుడతని వెలుగు మరి ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది (మత్తయి 5;14-16). ఒక ప్రసిద్ధమైన వ్యక్తి *ప్రభువుకు విశ్వాసంగలవాడైతే*, అతడు అప్రసిద్ధుడుగా ఉన్నప్పటి కంటె, ఒక వేళ, ఇప్పుడు మంచిని అధికంగా ప్రభావితం చేయవచ్చును. "దేవుడు నన్ను ఏమి చేయాలని కోరుతున్నాడో అదంతా నేను నేరవేరస్తున్నానా?" అని ప్రతి క్రైస్తవుడు తనను తాను ప్రశ్నించుకోవలసిన అవసరం ఉంది.

*అతి తరచుగా క్రైస్తవులు తమ శక్తిని సంఘములో ఉపయోగించలేరు.* కొంత మంది సహోదరి సహోదరులు దేవుని చేత అద్భుతమైన వరాలుపొంది ఉంటారు, అయితే వారు

వాటిని ప్రభువు సంఘములో వినియోగించుటలో తప్పిపోతారు.

ప్రభువు సేవలో సామర్థ్యాన్ని అభివృద్ధి పరచుకొనుటకు ఉపయోగించవచ్చును, కాని వారు చాలా తక్కువ సమయాన్ని బైబిలు పఠనానికి కేటాయిస్తారు. దేవుడు తెలియజేసిన వాటి లోతులను అర్థం చేసుకోగలిగినప్పుడు, వారు అల్ప విషయాలలో ప్రయాసపడుటతో తృప్తి కలిగి ఉంటారు.

ప్రభువు సేవలో సామర్థ్యాన్ని అభివృద్ధి పరచుకొనుటకు ప్రయత్నించవలసినది, ఇతరులకు బోధించు లేక ఉపదేశించు సామర్థ్యముగల వారు మాత్రమే కాదు. పూర్తికాల బోధకునిగా ప్రభువునకు సేవచేయగల పురుషులు, అలా చేయుటకు సవాలను ఎప్పటికి అంగికరించటం లేదు. వారు ప్రభువు కొరకు ఏదో కొద్దిగా చేయవచ్చు, కాని వారు వాక్య పరిచర్యకు తమ్మును తాము అర్పించుకొన్నట్లయితే, వారు చేయగలిగినంత చేస్తారు.

*స్థానిక సంఘాలు మంచి చేయుట కొరకు ఎప్పుడూ తమ శక్తి కొలది జీవించుట లేదు.* స్థానిక సంఘాలు, వాటి పరిమాణము, సామర్థ్యము, అవకాశాములను బట్టి అవి ఏమి చేయగలవో అదంతా చేయాలని దేవుడు ఎదురు చూస్తున్నాడు. క్రీస్తు పక్షముగా పని చేయుటకు, దేవుడు సహోదరులకు విశేషమైన అవకాశాలు కల్పించి, వారిని ప్రత్యేకమైన సమయములో ప్రత్యేకమైన స్థలములో వుంచవచ్చును. పెద్ద నగరాలలో ఉన్న సంఘము ప్రభువు కొరకు సాక్ష్యమిచ్చుటకు గొప్ప సందర్భాలు కలిగి ఉంటుంది. నగర శివారులలో ఉండి వేగంగా ఎదుగుతున్న సంఘము, దాని విస్తరణకు అవకాశాలను అభివృద్ధి పరచుకోవచ్చును. ఇతర దేశాలనుండి వలస వచ్చిన అధిక సంఖ్యాకుల మధ్య ఉన్న సంఘము, ఆ వలస వచ్చిన వారికి సేవ చేయుటకు అసాధారణ మార్గం కనుగొన వచ్చును. తుఫానులు, ఉప్పెనలు లేక వరదలు లాంటి ప్రకృతి భీభత్సాలతో కొట్టబడిన ప్రజల మధ్య నివసిస్తున్న క్రైస్తవులు – ఆ భీభత్సాలతో కొట్టబడిన ప్రజల మధ్య నివసిస్తున్న క్రైస్తవులు – ఆ భీభత్సాలా ద్వారా బాధింపబడుతున్న ప్రజలకు మొదట సహాయం చేసి ఓదార్చవచ్చును.

*సంఘము సమాజము మీద అనుకూల ప్రభావము కనబరచు సామర్థ్యము కలిగి ఉన్నప్పుడు, అది అలా చేయుటకు బాధ్యత కలిగి ఉంటుంది.* ఇతరులను ఎదుర్కొని వారిని దర్శించుటకు అవకాశాలుగల సంఘాలు దేవుని ఆరాధించుటకు, వారి సంఘ భవనాలలో బోధించుటకు మంచి పనులు చేయుటకు మాత్రమే కూడుకొనుట కొనసాగిస్తూ ఉన్నారు – *కాని వారు ప్రభువు కొరకు చేయవలసిన దంతా చేయటం లేదు!* వారు తమ శక్తి కొలది జీవించటం లేదు.

"నేను చేయగలిగిన దంతా చేస్తున్నామా?" "మన శక్తిని మనం నెరవేరుస్తున్నామా?" అని సంఘాలు తమ్మును తాము అడుగుకోవాలి.

---

సూచనలు

[1]Herbert Lockyer, *All the Kings and Queens of the Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 163. [2]ఏలీయా పరలోకమునకు కొనిపోబడినప్పుడు ఎలీషా చెప్పిన మాటలను యెహోయాషు వాక్యము గుర్తుకు తెస్తుంది (2 రాజులు 2:12 చూడు). [3]యెహోయాషు బాణము వేయకముందు అతని చేతులపై ఎలీషా చేతులు ఉంచుట, ఆ బాణము యొక్క గుర్తింపు, శక్తి దేవుని యొద్ద ఉండి వస్తుందని సూచిస్తుంది. [4]C. F. Keil and F. Delitzsch, *The Books of the Kings,* trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand

Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 377. [5]2 రాజులు 13:25, "యెహోయాషు అతని ముమ్మారు జయించి ఇశ్రాయేలు పట్టణములను మరల వశపరచుకొనెను" అని చెబుతుంది. [6]"బాణం వేయటం సిరియా మీద విజయానికి గుర్తు అని రాజుకు చెప్పబడియుండగా, వారిపై సంపూర్ణ విజయాన్ని సాధించుటకు, అతడు తన బాణములన్ని వేసియుండవలసింది" అని Keil వ్రాశాడు. "కాబట్టి, కేవలం మూడు బాణాలు వేసిన తరువాత అతడు విరమించుకొన్నాడు, నిజ విశ్వాసములో, దేవుని సర్వశక్తిలో ఆయన వాగ్దానం పొందాలని కోరుకొన్నట్లు సూచిస్తుంది" (Keil and Delitzsch, 377).